# బాలరోగ కారణాలు

సాధారణముగా చంటి బిడ్డలకు తల్లి సరియైనటువంటి పథ్యము చేయనట్లయితే వాత, శ్లేష్మ పిత్త ప్రకోపాది వికారములచే దేహము చెడును. ఈ కాలమున స్థనమునందలి పాలు పిల్లలు తాగుట వలన ఇట్టి దోషములు కలుగును, దంతములు వచ్చు సందర్భము నందు, మలమూత్ర విసర్జనములు చేసినపుడు తల్లికి ఒపిక లేక బట్టలు వెంట వెంటనే మార్చనట్లయితే దురదలు దద్దు లు వచ్చును. తల్లి తిరిగి గర్భము ధరించిన సమయమునందు పిల్లలకు పాలు ఇచ్చిన దగ్గు, అగ్నిమాంద్యము, వాంతులు, కండ్ల దోషము, అరుచి, భ్రమ, కాళ్ళు చేతులు సన్నగిల్లు ట కడుపు పెరుగుట, దుర్బలత్వము, అజగల్లియను పెసరగింజలవంటి తెల్లా లిపొక్కులు వచ్చును,

పసిపాపలు, పాలుత్రాగువారు, అన్నము భుజించువారు, అను మూడు విధములు. పాలుత్రాగు వారికి మందులను తల్లు లకు ఇవ్వవలెను. అన్నము తిను వారికి అన్నముతో గాని, పాలతో గాని మందులను ఇవ్వవలెను. తల్లు లుపథ్యము ఉండి వేడి వేడి పదార్థములు తీసుకోవలెను. చలువ చేయు పదార్థములు తీసుకోరాదు. పిల్లల ఆరోగ్యమును బట్టి తల్లు లుపత్యమును పాటించవలెను.

దంతములు వచ్చే కాలమునందు శిశువులకు ఎట్టి రోగములు వచ్చినను, తూర్పుగా పారిన తెల్ల వావిలి వేరును బాలురకంఠము నందు రక్షగా కట్టిన ఎట్టి దోషమైన నివారించును. ఆ సమయమునందు పిల్లలకు ఎలాంటి చికిత్సలు చేయించరాదు.

sakalapoojalu